## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

**వికారాబాద్,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** రాజీమార్గమే రాజ మార్గంగా భావించి కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు కేసులలో కక్షిదారులైనటువంటి వారి కోసం ఈ నెల 28 న జిల్లాలోని అన్ని కోర్టులలో న్యాయశాఖ ఆద్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కక్షిదారులు ఎవరైనా వారి కేసుల రాజీ కొరకు వేచిచూస్తున్నట్లు అయితే 28న జరిగే లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదైన వారు రాజీ కావాలి భావిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారుల సమయం, విలువైన కోర్టు సమయం వృధాకాకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీసులు, న్యాయవాదులు సైతం కక్షిదారులకు లోక్ అధాలత్‌పై అవగాహన కల్పించి లోక్ అదాలత్‌కు అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొనేలా చూడాలని తెలిపారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## బాధిత కుటుంబానికి ఎల్‌ఒసి అందజేత

**పెద్దేముల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** భాధిత కుటుంబానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఎల్‌ఓసిని అందజేశారు. పెద్దేముల్ మండలం బండపల్లి గ్రామా నికి చెందిన ఎన్,వెంకటేష్ అ నారోగ్యంలో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు సోమవారం భాధిత కుటుంబానికి రూ. 2 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేసి చెక్కును అందజేశారు. డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి,నారాయన్‌రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, డివై నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు శశాంక, ప్రతీక్ జైన్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక, అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి(62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ శశాంకకు విన్నవిస్తూ సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేసి, తదనంతరం పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పంపించడం జరుగుతుందని, అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టడం చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఒకవేళ వినతులు పరిష్కారం కానట్లయితే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్‌లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు.ప్రజావాణి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడా నికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్,ఆర్డిఓ వాసు చంద్రలతో కలిసి ప్రజల నుండి 179 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రుణ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాకపోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కర దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్‌డిఓ వాసుచంద్ర,జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

### ప్రజావాణిలో 120 ఫిర్యాదులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23. ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 120 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను డిప్యూటి కలెక్టర్ సైదులు, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డిలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్,అదనపు కలెక్టర్ ,ఆర్డివో



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న డిప్యూటీ కలెక్టర్



ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును హైడ్రా ఆకస్మిక తనిఖీ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని చెరువులను హైడ్రా అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం హైడ్రా బృందం ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును సందర్శించి ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో నిర్మాణాలు ఏమేరకు ఉన్నాయని ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులను ఆరా తీసింది. చెరువు పరిధిలోని ఉప్పరిగూడ, పోచారం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీల్లో ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో నిర్మాణాలు పరిశీలించి మరోమూరు ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు సంయుక్తంగా సర్వేచేసి పూర్తి నివేదికను హైడ్రాకు ఇవ్వాలని కోరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పంచాయితీలుగా ఉన్నప్పటినుంచి సర్వే నెంబర్ వారిగా ఎన్ని అనుమతులు ఇచ్చారన్నది కూడ పూర్తి వివరాలు ఇవ్వాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. హైడ్రా ఆర్‌ఎఫ్‌ఓ పాపయ్య ఆధ్వర్యంలో వచ్చిన బృందంతో పాటు ఇరిగేషన్ డిఈ ఉషారాణి, ఏఈ రాజ్యలక్ష్మి, ఏసిపి కెవిపి రాజు, మున్సిపల్ అధికారులున్నారు.

## రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



మల్ రెడ్డి రాంరెడ్డిని కలిసిన వైస్ ఎంపిపి రామకృష్ణ యాదవ్,తదితరులు

**యాచారం సెప్టెంబరు23,ప్రభాతవార్త :** యాచారంలో ప్రధాన రోడ్లను మరమ్మతులు చేయించండని యాచారం మాజీ వైస్ ఎంపిపి గజ్జి రామకృష్ణ యాదవ్ రోడ్డు భవన నిర్మాణ అభివృద్ధి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు.యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల రోడ్డులు గురించి చర్చించి మండలం పరిధిలోని కొన్ని గ్రామాలకు వెల్లె ఆర్, అండ్‌బి రోడ్డులను గుంతలు గుంతలుగా ఉండి వాహనాలు వెళ్లడానికి కష్టంగా ఉన్నది కనుక ఇబ్బందికరంగా ఉన్న రోడ్డులు అవసరమైన చోట కొత్తవి,అక్కడక్కడ మరమ్మతులు చేయించాలని మల్ రెడ్డి రాంరెడ్డిని కోరారు.అందుకు ఆయన వెంటనే స్పందించి ఆర్‌అండ్‌బి రోడ్డుకు సంబంధించిన ఈఈ ,డిఈలతో మాట్లాడటం జరిగింది. గ్రామాల్లో ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ వెంటనే రోడ్డుల ఇష్టిమేషన్ ఇవ్వాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసాని బుచ్చిరెడ్డి,సుధీర్ రెడ్డి, గిరిమోని రవీందర్ ,గౌర వెంకటేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి పాటుపడాలి

### ఎంపి ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 23. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిందిద్దేందుకు పాలక వర్గ సభ్యులు కృషి చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొని మున్సిపల్ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ప్రజా సమస్యలు లేకుండా అన్ని విదాల అభివృద్ది చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని వివిద అభివృద్ది పనులకు రూ. 75 లక్షలతో పనులు చేయడానికి సభ్యులు తీర్మానించారు. కాగా తమ మున్సిపల్ పరిధిలోని కొంపల్లి బ్రిడ్జి నుండి గౌడవెల్లి గ్రామ ఓఆర్ఆర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేసి, డివైజర్ చేసి, రోడ్డు వెంబడి వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి గాను నిధులు కేటాయించాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు మున్సిపల్ చైర్మన్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్చొద్దు



కలెక్టర్ వినతిపత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, సెప్టెంబరు 23 :** పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతి పాదించిందని, అందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ గుప్త ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆగీరు రవికుమార్ గుప్త, సరాపు రమేష్, తదితరులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను కలిసి వినతిపత్రం అందజేశారు. తెలుగు రాష్ట్రాల కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేపట్టిన పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడు అని, మా ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీయకుండా పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం పేర్లు యధాతథంగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారరు. సురవరం ప్రతాపరెడ్డి పేరు వేరే ప్రాజెక్టులకు పెట్టాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త, తెలంగాణ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య గుప్త, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శి గందె సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి సరాపు రమేష్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిని రామనాథం, పాల మధు, యాచారం మండల అధ్యక్షుడు వీరబ్రహ్మ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు పసునూరి వినోద్ కుమార్, యంసాని శ్రీనివాస్, తాటి విజయ్‌కుమార్, గుడిపల్లి త్రినాథ్, గుబ్బ శ్రీనివాసులు, నీల నాగరాజు, ఎల్కుర్తి నారాయణ, ఎల్కుర్తి జగదీశ్వర్, ఎల్కుర్తి నాగరాజు, తాటి రామచంద్రుడు, ఆగీరు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### డాక్టర్లుకు ఎమ్మెల్యే యాదయ్య సూచన



వైద్యుల వివరాలు అడుగుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలో వైద్యులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిరుపేదలకు వైద్య సేవలను సకాలంలో అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాద య్య సూచించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిని అకాస్మీకంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య తనీఖీ చేశారు. అసుపత్రిలో సిబ్బంది పని తీరును, వార్డులను, రోగులలు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నిత్యం విధులకు తప్పనిసరిగా రావాలని, విధులను నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.ఆసుపత్రికి వస్తు న్న ప్రజలకు వైద్య సేవలు అందంచిన సిబ్బందిపై చర్య లు తీసుకుంటామన్నారు. వైద్యులపై పిర్యాదులు వస్తు న్నాయని, మరోసారి పిర్యాదులు వస్తే చర్యలు తప్ప వన్నారు.అసుపత్రిలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని, కాంట్రాక్ట్ వైద్యులు, రెగ్యూలర్ వైద్యులు వివరాలు అగిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మందు లను తెప్పించాలన్నారు. అసపత్రికి వస్తున్న ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో అసుపత్రి ఇంచార్జి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, పెంటయ్యగౌడ్, రాములు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## తిరుపతి లడ్డు అపవిత్రం చేసిన నిందితులను గుర్తించాలి



తహసీల్దార్ వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం సభ్యులు

**చౌడపూర్ సెప్టెంబరు23,ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీ ప్రక్రియలో కల్తీ నెయ్యినీ వాడడం,శ్రీవారి మహాప్రసాదాన్ని అపవిత్రం చేయడం పట్ల దేశవ్యాప్తంగా భక్తుల మనోభవాలు దెబ్బతిన్నాయి.ఈ విషయంపై ఏపి ప్రభుత్వం నిందితులను గుర్తించాలని కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రాంతా ఉపాధ్యాయ సంఘం(తపస్)తరపున డిమాండ్ చేస్తూ చౌడపూర్ మండల తహసీల్దార్ ప్రబులుకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ ఇంచార్జీ రమేష్ యాదవ్,మండల అధ్యక్షుడు ప్యాట మల్లేష్,ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు యాదయ్య,తదితరులు పాలొన్నారు.

## నేడు యువత కోసం మేముసైతం..

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా యువత కోసం మేము సైతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ ఆవరణలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని నిర్వహకులు దర్శన్, పెంటన్న, కేకే కృష్ణా సోమవారం మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ సేవక్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని వారు వివరించారు. యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మేడ్చల్ బస్‌డిపోలో పారుతున్న మురుగు నీరు



డిపో ప్రాంగణంలో పేరుకుపోయిన మురుగు నీరు

**మేడ్చల్, సెప్టెంబర్ 23. ప్రభాతవార్త :** మేడ్చల్ బస్ డిపో ప్రాంగణంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా పట్టించుకునే నాథుడే కరువు కావడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం బస్‌డిపోకు వచ్చే ఉద్యోగులు, విద్యార్థులు డిపో ప్రాంగణంలో పేరుకుపోయిన మురుగుతో అనారోగ్యం పాలై డెంగ్యూ, విష జ్వరాలతో బాధపడుతున్నారని డిపో ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలోని నడిబొడ్డులో నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న బస్‌డిపోలో ముగురు నీరు పేరుకు దుర్గంధంగా మారిన మున్సిపల్ అధికారులు, సంబందిత ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని డిపో ప్రాంగణంలో నిత్యం పారుతూ పేరుకుపోయిన మురుగును తొలగించాలని డిపో అధికారులు కోరుతున్నారు.

## సాధారణ మండల సమావేశం

**కొందుర్గు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** ఈలనె 25వ తేదిన స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నాగారంను వరద నీటిలో మునగకుండా చూడాలి



వరదనీటిలో మునిగిపోతున్న కాలనీలను పరిశీలిస్తున్న ఎంపి రాజేందర్

**కీసర,సెప్టెంబరు23,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని వరద నీటిలో మున గకుండా చూడాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌కి మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనికి స్పందించిన ఎంపి రాజేందర్ తాను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణం శాశ్వత పరిష్కారం కొరకు మున్సిపల్ డిఈని పిలిపించి ఎస్టిమేషన్ ఇవ్వాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఎంపికి వివరిస్తూ పైన ఉన్న మున్సిపాలిటీలు బాలాజీనగర్, జవహర్ నగర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరివాహక ప్రాంతంలోని నీరు నేరుగా నాగారంలోని కాలనీల మీదుగా రావడంతో నాగారం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తున్నాయని తెలిపారు.ప్రత్యేక నిధులు కేటాయించి తక్షనం ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఎంపిని కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వచ్ఛత ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమం: ఎంపిడివో

**కొందుర్గు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదిన మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులతో సామూహిక ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అనురాధ తెలిపారు. అనంతరం స్థానిక జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## టిపిసిసి అధ్యక్షుడికి అభినందనల వెల్లువ



టిపిసిసిని కలిసిన యాచారం మాజీ ఎంపిపి జ్యోతి శ్రీనివాస్ నాయక్,నాయకులు అమృత సాగర్

**యాచారం సెప్టెంబరు23,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మహేష్ గౌడ్‌ను యాచారం మండలం మాజీ ఎంపిపి జ్యోతి శ్రీనివాస్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అమృత సాగర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగుతుందని దీమా వ్యక్తం చేశారు. సౌమ్యులు సమన్వయకర్త అందరికీ సమచిత న్యాయం కలిగించే వ్యక్తికి టిపిసిసి బాధ్యతలు అప్పగించినట్లు గుర్తు చేశారు.కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలోనే సముచిత న్యాయం లభిస్తుందని తెలిపారు.

## మంచినీటి సహాయకులకు శిక్షణా కార్యక్రమం

**శామీర్‌పేట, సెప్టెంబర్ 23. ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సల్‌జల్ మిత్ర కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాలకు చెందిన మంచినీటి సహాయకులు పాల్గొనగా వారికి గ్రామంలో నీటి సరఫరా, చిన్నపాటి మరమ్మత్తులు, బోరు బావులు, చేతి పంపులు, సింగిల్ త్రీఫేస్ మోటార్లు, హెచ్‌ఎస్‌సి ట్యాప్, పైప్‌లైన్ లీకేజీ అరెస్టులు మరమ్మత్తులు, నీటి నాణ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు మమతా బాయి, వత్సలాదేవి, వసంతలక్ష్మి, ఏఈఈలు స్వాతి, శామ్యూల్, అశిల, శ్రీదేవి, విద్యాసాగర్, ఆయా మండలాల వాటర్‌మెన్‌లు పాల్గొన్నారు.

# సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : డిసి



**అత్తాపూర్ సెప్టెంబరు23,ప్రభాతవార్త :** భారీ వర్షాలు కురిస్తుండడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిసి రవి కుమార్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలల్లో నీరు నిలిపోయాయి.సోమవారం ఉదయం అధికారులతో కలిసి డిసి రవి కుమార్ పలు ప్రాంతాల్లో పర్యటించారు.శాంతి నగర్ వద్ద నిలిచిన నీటి సిబ్బందితో క్లీయర్ చేయించారు.అనంతరం డిసి మాట్లాడుతూ..... రాబోయే 3 రోజులు భారీ వర్షాల పడే అవకాశం ఉంది కాబట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నీటి తోలిగిస్తు ప్రయాణీకులు,స్థానికుల ఎలాంటి ఇబ్బందుల లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది,పాల్గొన్నారు.

## ప్రజావాణీకి మూడు ఫిర్యాదులు

**అత్తాపూర్ సెప్టెంబరు23,ప్రభాతవార్త :**

ప్రజావాణీ దరఖాస్తులను సత్వరగా పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని డిసి రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిసి పలువురు నుండి ఫీర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ....ప్రజావాణీకి 3 ఫీర్యాదులు రావడం జరిగిందని వాటిన్ని తొందరగా పరిష్కరిస్తామని సర్కిల్ పరిధిలో ఎలాంటి సమస్యలు తమ దృష్టికి తీసుకోరావాలని సూచించారు.

## ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి

**చార్మినార్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకంది.ఎస్ఐ నర్సింహ్మా కథనం ప్రకారం.......పాతబస్తీ బహదూర్పుర ప్రాంతానికి చెందిన నీలేష్ (43)కు భార్య,ముగ్గురు పిల్లలు కలరు.నీలేష్ కిరాణాలో షాపులో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కాగా ఈ నెల 22వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో పని మీద నీలేష్ పురానాపూల్ వంతెన మీద నుంచి నడుచుకుంటూ బేగం బజార్ వెళుతున్నాడు.అదే సమయంలో వెనుకనుంచి గుర్తు తెలియని ద్విచక్ర వాహనం వచ్చి నీలేష్ను ఢీకొట్టింది.ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన నీలేష్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతి చెందిన నీలేష్ మృత దేహానికి సోమవారం ఉస్మానియా మార్చురిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.ప్రమాదానికి కారకుడైన ద్విచక్ర వాహనదారుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నకిలీ నోట్లతో వ్యాపారికి టోకరా

**యూసుఫ్గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

దుబాయ్ కరెన్సీని పోలి ఉండే నకిలీ నోట్లతో ఓ ముగ్గురు వ్యక్తులు వ్యాపారికి టోకరా వేసిన సంఘటన బోరబండ పోలీస్స్టేషన్ పరిధిలో జరిగింది. బోరబండ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఫంకజ్ జైన్ బోరబండ సైట్ 1లో పాస్ బ్రోకర్ వ్యాపారం చేస్తుంటారు. ఈ నెల 19న రహ్మత్నగర్కు చెందిన ఉపేందర్, ఫయూమ్, అబూద్ అనే వ్యక్తులు సైట్ 1లో ఉన్న పంకజ్ ఇంటికి వెళ్ళారు. ఆ సమయంలో ఫంకజ్ జైన్ ఇంట్లో ఉండగా ఆ ముగ్గురు తమ వద్ద ధీరమ్స్ని పోలిన నోట్లును ఆయనకు ఇచ్చారు. వారు ఇచ్చిన రెండు ధీరమ్స్కు రూ.9,120 ఇండియన్న కరెన్సీని వారికి ఇచ్చాడు. అదే రోజు వారు మరో 20 ధీరమ్స్తో పోలీన నకిలీ నోట్లను ఫంకజ్ ఇంటికి వారు తీసుకురావడంతో ఆయన వాటిని తీసుకుని మొత్తం రూ.9,120 వారికి ఇచ్చాడు. అనంతరం ఇంటికి చేరుకున్న తన కుమారుడు సౌరబ్కు తండ్రి పంకజ్జైన్కు 22 దీరమ్స్ను ఇవ్వగా సౌరబ్ వాటిని పరిశీలించడడంతో అవి నకిలలీ దీరమ్స్ అని గ్రహించాడు. దీంతో మోసపోయామని గ్రహించిన వారు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బోరబండ పోలీసులు తెలిపారు.

## గంజాయి విక్రేతతో పాటు మరో ఏడుగురు మంది అరెస్టు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**

గంజాయి విక్రేతతో పాటు దానిని సేవిస్తున్న మరో ఎనమిది మంది వినియోగదారులను జీడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని పరీక్షలు నిర్వాహించి నిర్ధారించి అరెస్టుచేసి రిమాండ్కు తరలించారు. జీడిమెట్ల సర్కిల్ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు సబ్ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తన బృందంతో కలిసి విస్తృతతనిఖీలు చేస్తున్న సమయంలో జీడిమెట్ల రామిరెడ్డినగర్లో గంజాయి సేవిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీనితో సబ్ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తన బృందంతో కలిసి రామిరెడ్డి నగర్లో సదరు ప్రదేశానికి వెళ్లి తనిఖీచేయగా అప్పటికే అక్కడ ఎనమిదిమంది గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే పరీక్షలు నిర్వహించే బృందాన్ని పిలిపించి పరీక్షలు చేయగా వారు గంజాయి సేవిస్తున్నట్లు నిర్ధారించారు. రామిరెడ్డినగర్కు చెందిన మహ్మద్ సయిఫ్ ఆటో డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోశిస్తున్నాడు. కుటుంబ ఆదాయం సరిపోకపోవడంతో పాటు త్వరితగతిన డబ్బు సంపాదించాలనే అత్యాశతో మహారాష్ట్ర లోని నాగ్పూర్నుండి గంజాయిని తెచ్చి నాలుగు చిమ్మిలు తీసుకువచ్చి స్థానికంగా ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే ఆటో డ్రైవర్ షేక్ ఇదాయత్(24),బావార్జీ హోటల్లో వంటవాడిగా పనిచేసే షేక్ ఇమ్రాన్(32), ప్రైవేట్ ఉద్యోగం చేసే మహ్మద్ ఆజామ్'34), వ్యాపారం చేసుకునే ఆవుల దినేష్రెడ్డి'23), రాహుల్సింగ్లకు తనవద్ద గంజాయి వుందని సమాచారం అందివ్వడంతో వారు సయిఫ్అలీ ఇంటికివచ్చి చిమ్మిలద్వారా గంజాయి సేవించారు. పటిష్టమైన సమాచారంతో పోలీసులు గంజాయిని సేవిస్తున్న ఎనమిదిమందిని అరెస్టుచేసి వారి సెల్ఫోన్లతోపాటు అక్కడ నిలువవున్న 850 గ్రాము గంజాయిని స్వాదీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండ్కు తరించారు. ఈమేరకు జీడిమెట్ల సర్కిల్ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. ఎక్కడైన గంజాయిని సేవిస్తున్నట్లు అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సర్కిల్ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. సమాచారం అందించిన వారి పేర్లు గుట్టుగా వుంచడంతోపాటు గంజాయి సేవించేవారిని కటకటాల పాలు చేస్తామని ఆయన సూచించారు.



నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

# రవాణారంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారించాలి

**సైఫాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:**

రవాణరంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేటు మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సత్యనారాయణరెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ నూతన ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మాట్లాడుతూ కొత్తగూడెంలో రెండు రోజుల పాటు జరిగిన యూనియన్ మహాసభల్లో ప్రతినిధులు పలు అంశాలపై చర్చిండం జరిగిందని చెప్పారు. రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటోలకు పర్మిట్లు జారీ చేయాలని, ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని కోరుతూ మహాసభలలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బి.వెంకటేశంగౌడ్ను యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమతం యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొనా న్నరు.



బి.వెంకటేశంను సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

### యూనియన్ సలహాదారుగా కూనంనేని ఎన్నిక

కొత్తగూడెంలో రెండు రోజుల పాటు జరిగిన యూనియన్ మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ గౌరవ సలహాదారుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గౌరవ అధ్యక్షుడిగా ఎఐటియుసి జాతీయ నాయకుడు వి.ఎస్.బోస్, అధ్యక్షుడిగా కె.జమలయ్య, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.డి. ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా ఎండి. ఒమర్ఖాన్, ఎ.బిక్షపతి యాదవ్, ఉప ప్రధాన కార్యదర్శి మోహన్రావు, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్యనారాయణ, బి.తిరుమలేష్గౌడ్, జి.వెంకటేష్, సి.హెచ్.జంగయ్య, టి.రాములు, చందు యాదవ్, బి.రాజుగౌడ్, పి.నర్సి రెడ్డి, కోశాధికారిగా ఎస్.అశోక్ ఎన్నికైనారు.

## బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే తలసాని



పాటిగడ్డ, ఎన్.బి.టీ.నగర్ నూతన అధ్యక్షుడు శేఖర్ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

సనత్ నగర్ నియోజకవర్గంలోని వివిధ బస్తీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. పాటిగడ్డ, ఎన్.బి.టీ.నగర్ బస్తీకి చెందిన శేఖర్ ముదిరాజ్ బస్తీ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం మారేడ్పల్లి లోని తలసాని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.బి.టీ.నగర్ నూతన అధ్యక్షుడు శేఖర్కు ఎమ్మెల్యే తలసాని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగం పేట్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అఖీల్, రఫీక్, ఇలియాజ్, సిద్దిక్, నసీమా, శారధ పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించాలి : జిఎం అరుణ్ కుమార్ జైన్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులు సమన్వయంతో ట్రాక్ మిషన్లను, పరికరాలను సద్వినియోగం చేసుకొని పక్కా ప్రణాళికతో విధులు నిర్వహించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్ తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో భద్రతా సమీక్ష సమావేశంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతా అంశాలను సమీక్షిస్తూ విధి నిర్వాహనలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ రైల్వే భద్రతా విధానాలను తప్పని సరిగా పాటించాలన్నారు. ఫుట్ఓవర్ బ్రిడ్జిల్, ఫ్లాట్ఫారమ్ల ఎత్తు,పెంపు,వేటింగ్ హాల్, తాగునీటి సౌకర్యాలు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా భద్రతా సమీక్ష సమావేశంలో 9 మంది రైల్వే ఉద్యోగులకు ఎంప్లాయి ఆఫ్ది మంత్ అవార్డులను జిఎం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## సతీష్కు అమెరికా ప్రెసిడెంట్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్స్ అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**

అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి ప్రెసిడెంట్స్ లైఫ్టెమ్ అచీవ్మెంటన అవార్డును తొలిసారిగా ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సతీష్ కత్తుల అనే తెలుగు వ్యక్తికి దక్కింది. ఆదివారం రాత్రి వాషింగ్టన్ లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును ఆమెరికా అధ్యక్షులు ప్రెసిడెంట్ జో బైడెన్ జూనియర్ పేరుతో సర్టిఫికేట్ను, గోల్డ్మెడల్ను సెనెటర్ జోయ్ మంచిన్ డాక్టర్ సతీష్కు అందజేశారు. అమెరికాను ఆరోగ్యవంతమైన దేశంగా మలిచే బృహత్తర కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కత్తుల క్యాన్సర్ వైద్యనిపుణులుగా స్వచ్ఛందంగా సేవలందించినందుకు ఈఅవార్డుకు ఎంపిక చేసి బహుకరించారు. డాక్టర్ సతీష్ తెలంగాణకు చెందిన వారు. 29ఏళ్లుగా అమెరికాలో సేవలందిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డుకు తాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఎవ్వరికీ తీసిపోరని ముఖ్యంగా వైద్యరంగంలో భారతదేశంలో ప్రపంచ స్థాయి వైద్యనిపుణులు ఉన్నారని ఈఅవార్డును తెలుగుజాతి వైద్యనైపుణ్యానికి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో హుండి లెక్కింపు



జీటియస్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో హుండి లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది.

**యూసుఫ్గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జిటియస్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప సాయిబాబా దేవాలయంలో సోమవారం హుండి లెక్కింపు చేశారు. దేవదాయ ధర్మధాయ శాఖ ఇన్స్పెక్టర్ డి.మధుబాబు, కార్యనిర్వాహన అధికారి గుమ్మడిగల సుధాకర్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. సుమారు రెండున్నర నెలలకు గాను రూ.1,79,339లు వచ్చిందని తెలియజేశారు.ఫోటోరైటప్:బోరబండ సైట్ 3లోని స్మశాన వాటికలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన సమావేశంలో పాల్గొన్న కమిటి అధ్యక్షులు వేముల యాదయ్య .తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి

**యూసుఫ్గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

బోరబండ పోలీస్స్టేషన్ పరిధిలోని ఎస్పిఆర్హిల్స్ చౌరస్తాలో ఓ ప్రవేటు స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్పిఆర్హిల్స్ లోని ఓమ్నగర్కు చెందిన సాయిచరణ్(12) 9వ తరగతి చదువుతున్నాడు. సాయంత్రం సైకిల్పై ఆడుకుంటూ రోడ్డు పైకి రావడంతో ఓ ప్రవేటు స్కూల్ బస్సు టైర్లకింద పడి గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలిం చగా బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. బోరడండ పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పాదుపు సంఘం నూతన కార్యవర్గం



శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం నూతన కార్యవర్గం

**మైలార్దేవ్పల్లి,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

కాటేదన్ శివరాంపల్లి శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. సంఘం ఛైర్మన్గా సోమా శ్రీనివాస్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వైస్ ఛైర్మన్గా సరాబు ఆనంత గుప్తా,డైరెక్టర్లుగా ఓరగంటి మల్లేష్ గుప్తా,సేదం వెంకట రమణ గుప్తా,సేదం శ్రీనివాస్ గుప్తా,న్యాలాంటి నర్సింహా గుప్తా,గోంగూలి వెంకటేష్ గుప్తా,చవ్వ వెంకటేష్ గుప్తా,కొండా కృష్ణయ్య గుప్తాలు ఎన్నికోబడ్డారు.

## అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తాం

**యూసుఫ్గూడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

బోరబండలోని సైట్ 3 స్మశాన వాటికలో ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఇందులో క్రైస్తవ, హిందు మతాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ సైట్ 3లోని స్మశాన వాటికలను అన్ని వర్గాల వారు కలిసి మెలసి అభివృద్ధి పరుచుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే జిహెచ్ఎమ్సి తరపున స్మశాన వాటిక కమిటిని అధికారికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు చెందిన వారికి ప్రధాన్యాత కల్పిస్తామని బోరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్ రహ్మత్నగర్ కార్పోరేటర్ సిఎన్రెడ్డిలతో చర్చించి ఒక ప్రణాళిక బద్దంగా నూతన కమిటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.గతంలో డిప్యూటి మేయర్గా బాబాఫసియుద్దీన్ ఉన్నపుడు కోటిన్నర రూపాలయలతో స్మశాన వాటిఇక అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీజెఆర్ కమిటి అధ్యక్షులు వేముల యాదయ్య, సీతారామ్ రెడ్డి, బాలయ్య, ఆర్.యాదయ్య, వేముల వెంకటేష్, మల్లేష్, చెన్నయ్య, సతీష్, యాదగిరి, పాస్టర్ కృపాసన్నిది, పాస్టర్ స్వామిదాసు, పాస్టర్ సత్యానందం, పాస్టర్ మోజస్ తదదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం : రామకృష్ణారెడ్డి

**నార్సింగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :**

పౌరులమంతా స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటిద్దాం... పర్యావరణంను కాపాడుకుందాం అని మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. 19.వ, వార్డులో ఉన్న రోడ్లపై చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ నీరు, చెత్త నిలువ ఉంటుందో అక్కడే దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. అంటు వ్యాధులకు దూరంగా ఉండాలన్నా, ఆరోగ్యానికి దగ్గరగా ఉండాలన్నా ప్రజలంతా స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఇళ్లలోని చెత్తను ఎత్తి రోడ్ల పక్కల వేయవద్దని, ఇళ్ల ముందుకు వచ్చే ఆటోలలోనే వేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దోలు శ్రీరాములు, బషీర్, ఏర్పుల కుమార్, శ్రవణ్, మహేందర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్నీ బిఈడీ అభ్యర్ధులకే కేటాయించాలి

### నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ డిమాండ్



బిఈడీ అభ్యర్థులతో కలిసి అభివాదం చేస్తున్న నీల వెంకటేష్ , కుమార్, పాండు తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:**

స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వందశాతం బిఈడీ పూర్తిచేసిన వారికే కేటాయించాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో బిఈడీ అభ్యర్ధులు ఎస్జిటీ రాసుకునే అవకాశాన్ని కోల్పోయారన్నారు. దీంతో డీఈడీ వారికే ఎస్జీటీ పోస్టులకు అవకాశం లభించిదని, అలాంటప్పుడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్నింటినీ బిఈడీ వారితోనే భర్తీ చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా విద్యాశాఖలోని 26వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. జాతీయ నూనత విధానం ఆధారంగా విద్యావ్యవస్థలో మార్పులు చేయాలని ప్రైమరీ ,హైయర్ ఎడ్యుకేషన్ విభాగాలు వేర్వేరు చేయాలని ఆదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో బిఈడీ అభ్యర్ధులు భూక్యాకుమార్, పాండు, అశోక్ చౌహాన్, కిరణ్కుమార్, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి : ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్

**నార్సింగి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో ప్రతీ పౌరుడు స్వచ్ఛందంగా భాగస్వామి కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో రంగారెడ్డి జిల్లాలోనే తొలి ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా లక్ష్మీ స్వయం కృషి "పర్యావరణ సహిత-ప్లాస్టిక్ రహిత ఇస్తరాకుల" తయారీ కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ మా చిన్నతనంలో సహజసిద్దంగా లభించే మొత్కు ఆకులతో తయారు చేసిన ఇస్తరాకులను పండగల సమయంలో, శుభ కార్యాల సమయంలో భోజనం చేసేందుకు ఉపయోగించే వారమన్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్లాస్టిక్ భూతం అన్నింటిని కబలించివేసిందన్నారు. ఇప్పుడు ఏ శుభకార్యంకు వెళ్లినా ప్లాస్టిక్ ఇస్తరాకులు, గ్లాసులను విపరీతంగా వాడేస్తు, భూమి, నీరు, గాలి కాలుష్యం పెరుగడంలో అందరం బాగస్వాములం అవుతున్నామన్నారు. భావి తరాల బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలన్నా, గాలి, నీరు, మట్టి కాలుష్యం నుంచి కాపాడబడాలన్నా ప్రజలందరూ తిరిగి ప్రకృతి సిద్దమైన జీవనంను గడుపాలన్నారు. ఖానాపూర్లోని మహిళలు ప్లాస్టిక్ను వాడకుండా కేవలం ఆకులతోనే ఇస్తరాకులను తయారు చేసేందుకు ముందుకు రావడం అభిందనీయమని, ఇలాంటి కేంద్రాలు మరిన్ని పెట్టేందుకు మహిళా సంఘాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి నుంచి గండిపేట మండలంలోని ప్రజలందరూ సహజసిద్ధమైన ఆకులతో తయారు చేసే ఈ ఇస్తరాకులనే మీ శుభకార్యాలలో వాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మార్పు మనతోనే ప్రారంభమవ్వాలన్న కసితో అందరూ ఈ ఆకులను వాడాలన్నారు. అలాగే ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పరిశుభ్రత-పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండయ్య ముదిరాజ్, క్యాతం అశోక్ యాదవ్, రామేశ్వరం నర్సిహ్మా, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్లో ప్లాస్టిక్ రహిత ఇస్తరాకుల కేంద్రంను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్.

## హైడ్రా కూల్చివేతల బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటల

**కెపిహెచ్బి కాలనీ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

కూకట్పల్లి నల్లచెరువులో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా సంఘటన స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు సోమవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి ఇక్కడకు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలకు కనీస సమయం కూడా ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకూటి కోసం పదిమందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఖచ్చితంగా నీకు వారి గోస తగులుతుందని తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటామని వారికి కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జీ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్నపల్లి సూర్యారావు, కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్రెడ్డి, చంద్రప్రకాష్రెడ్డి, నల్లచెరువు పట్టాదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కూల్చివేతల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు

## పర్యాటక రంగంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు : ఆచార్య యాదగిరి



పర్యాటక వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్ను విడుదల చేస్తున్న రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంచాలకులు ఆచార్య యాదగిరి,అతిథులు

**చార్మినార్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** రాష్ట్ర పర్యాటక రంగంలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు పెరిగాయని రాష్ట్ర కళాశాల విద్యాశాఖ సంచాలకులుఆచార్య యాదగిరి అన్నారు.సెప్టెంబరు నెల 27వ తేదీన జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్ మేనేజ్మెంట్ విభాగం 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాలను ఆయన సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతూ విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తున్నదని తెలిపారు. పర్యాటక రంగంలో ఉన్న అవకాశాలను గుర్తించి కళాశాల విద్యాశాఖ,ఉన్నత విద్యా మండలి రెండు కళాశాలలో బిబిఏ టూరిజం,హస్పిటాలిటి మేనేజ్మెంట్ కోర్సులను గత సంవత్సరం ప్రవేశ పెట్టిందని ఆయన తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ పర్యాటక రంగ శాఖ ఉత్తర్వుల మేరకు ఈ సంవత్సరం అన్ని డిగ్రీ కళాశాలల్లో టూరిజం క్లబ్బులు ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. విద్యాశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్.రాజేందర్ సింగ్ మాట్లాడుతూ డిగ్రీలో టూరిజం కోర్సులో చేరిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్, ఐఆర్సిటిసి మేనేజర్ కిశోర్ సత్య,సిక్కిం గ్లోబల్ టెక్నికల్ యూనివర్శిటి ప్రొఫెసర్ పొటుకుచి త్రయంబకం,కామర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్.కె.మల్లిఖార్జునరావు,డాక్టర్ యూస్పీ రాణి, డాక్టర్.రవీంద్ర బాబు,ఇఫత్ ఉన్నీషా, డాక్టర్. కోటీశ్వర రావు,డాక్టర్.కె.భాస్కర్తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పబ్లో మహిళ పట్ల అసభ్య ప్రవర్తన - డాక్టర్పై కేసు నమోదు

**గచ్చిబౌలి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**

పబ్లో ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడంటూ ఓ డాక్టర్పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్లో గల తబలా రస పబ్కు ఓ ఐపిఎస్ అధికారి తన భార్యతో కలిసి ఈనెల 20వ తేదీన వెళ్లాడు. ఇదే పబ్కు నగరానికి చెందిన నలుగురు డాక్టర్లు సైతం వెళ్లారు. కాగా ఐపిఎస్ అధికారి భార్య వాష్ రూమ్కు వెళ్లి వచ్చే సమయంలో డాక్టర్ల బ ృందంలోని ఓ డాక్టర్ అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై మహిళ తబలా రస నిర్వాహకులకు పిర్యాదు చేయగా, సిసి కెమెరాల ఆధారంగా డాక్టర్ను గుర్తించిన పోలీసులు డాక్టర్ మీద కేసు నమోదు చేశారు. కాగా ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. డాక్టర్ మీద కేసు నమోదు విషయమై స్పందించేందుకు గచ్చిబౌలి పోలీసులు నిరాకరించారు. మరోవైపు డాక్టర్ వాష్ రూమ్కు వెళ్తున్న క్రమంలో అనుకోకుండా చేయి తగిలిందని, దీనిపై డాక్టర్ అక్కడే మహిళకు క్షమాపణలు చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఐపిఎస్ ఇచ్చిన సమాచారంతో తబలా రసో పబ్కు వచ్చిన గచ్చిబౌలి పోలీసులు డాక్టర్కు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, ఎక్కువ మోతాదులో మద్యం సేవించినట్లు తేలకపోవడంతో పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారని, రాత్రంతా స్టేషన్లో ఉంచి, ఉదయం పబ్ నిర్వాహకుల పిర్యాదుతో కేసు నమోదు చేసి డాక్టర్కు నోటీసులు అందజేసినట్లు తెలుస్తుంది. చిన్న విషయమైనా ఐపిఎస్ అధికారి కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## క్రికెట్ బెట్టింగ్ అడుతున్న వ్యక్తి అరెస్ట్..

**గోషామహల్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** ఆన్లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ అడుతున్న బెట్టింగ్ రాయుడున్ని సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేసి సుమారు 8లక్షల రూపాయల నగదుతోపాటు సెల్ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు ఇన్స్పెక్టర్ శ్రీనివాసచారి కథనం ప్రకా రం... ఎంజె మార్కెట్ సమీపంలోని వాల్స్ట్రీట్ అపార్ట్మెంట్లో వికాస్జైన్(41) హెచ్టిటిపి//లక్కిస్టార్ 123పేరిట గోవా,కలెక్షన్ ఏజెంటుగా వాట్సప్ గ్రూపు ద్వారా క్రికెట్ బెట్టింగ్ అడిపిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సుల్తాన్బజార్ పోలీసులు దాడులు నిర్వహించి వికాస్జైన్నుఅదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.గోవా స్థావరంగా క్రికెట్ ఆడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అతనివద్ద ఉన్న 8లక్షల రూపాయలు,మొబైల్ఫోన్,ఆన్లైన్ ఐడి, పాస్వర్డ్, పంటర్, ద్విచక్ర వాహనంతోపాటు రూపాయలను లెక్కించే మిషన్ను స్వాధీనం చేసుకున్నారు.పంటర్ నుంచి గూగుల్ప్లే,ఫోన్పే ద్వారా నగదును20 నుంచి 35 మందితో కలిసి క్రికెట్ బెట్టింగ్ అదు తున్నట్లు తేలింది.వికాస్జైన్పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరించారు.ఈ కేసును సుల్తాన్బజార్ ఏసిపి కె.శంకర్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ఎస్ఐ జి.మధుసూధన్ దర్యాప్తు చేస్తున్నారు.

## గురుకుల సమస్యల పరిష్కారానికై ఛలో హైదరాబాద్

**ముషీరాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** గురుకుల సమస్యల పరిష్కారానికై ఈనెల 28న ఛలో హైదరాబాద్ పేరుతో చేపడుతున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్యూటీఎఫ్ మరియు గురుకుల సంఘాల జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం దోమలగూడలోని టీఎస్యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మహాధర్నా గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య మాట్లాడుతూ సిబ్బంది ఎదుర్కొంటున్న 25 సమస్యలతో చార్టర్ ఆఫ్ డిమాండ్స్ రూపొందించి పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా సమస్యలు పరిష్కారం కాలేదని, అందుకే టీఎస్యూటీఎఫ్ మరియు గురుకుల సంఘాల జేఏసీ ఉమ్మడిగా ఈ నెల 12న ప్రభు త్వానికి దశలవారీగా పోరాట కార్యక్రమానికి నోటీసు ఇచ్చి పోరాటాలు ప్రారంభించామని తెలిపారు. ఈనెల 28న ఇందిరాపార్కు వద్ద చేపట్టబోయే మహాధర్నా ద్వారా అయి నా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకులల సంఘం జేఏసీ నా యకులు మామిడి నారాయణ, డాక్టర్ ఏ.మధుసూదన్, టీఎస్యూటీఎఫ్ మైనారిటీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విభాగ ప్రధాన బాధ్యులు డాక్టర్ బి.సురేందర్, ఎం.మహే ష్, ఇతర నాయకులు గణేష్, స్పెషల్ టీచర్స్ అసోసియే షన్ అధ్యక్షులు వేదాంతచారి, బ.లింగస్వామి, ఎం. సుధాకర్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు వైద్య సహాయం అందించటానికే ఆయుష్మాన్భారత్ : డా.లక్ష్మణ్



పేదలకు ఔషధాలు అందిస్తున్న డాక్టర్ కే.లక్ష్మణ్

**ముషీరాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సహాయం అందించటమే ఆయుష్మాన్ భారత్ ప్రధాన ఉద్దేశ్యమని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. సోమవారం కవాడిగూడలోని ముగ్గ బస్తీలో సీజన్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవ పక్వాడ కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ హరిచరణ్ నేతృత్వంలోని వైద్య బృందంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. పేదల శ్రేయస్సే బీజేపీ లక్ష్యమని, పేద ప్రజల ఆరోగ్యం కోసం కేంద్రం అమలుచేస్తున్న పథకాల ద్వారా పది కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పూసరాజు, రమేష్రాం, వెంకటేష్, సలంద్రి శ్రీనివాస్యాదవ్, భరత్గౌడ్, కవాడిగూడ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్బాబు, ఏ.ప్రభాకర్, కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు వెంకటేష్

## పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆగ్రహం

**క్యాబినెట్ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలి**

**ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్**

**తలకొండపల్లి, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సుపరిచితుడైన శ్రీపొట్టిశ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడంపై ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పొట్టిశ్రీరాములు పేర్లు మార్పు పట్ట రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పేరు మార్పుపట్ల క్యాబినెట్ ఆమోదం తెలుపడం పట్ల ఆర్యవైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల జెడ్పిటిసి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్ హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారులీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం కున్న పొట్టిశ్రీరాములు పేరును తీసివేసి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం ఎంతవరకు సమంజసమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడిని ప్రశ్నించారు. పొట్టిశ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం కృషి చేసినట్లు ఆయన తెలిపారు. పొట్టి శ్రీరాములు కుటుంబం స్వాతంత్ర పోరాటంలో సైతం పాల్గొన్నారని అటువంటి వ్యక్తి పేరు తీసివేయం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి మరొక్కసారి ఆలోచించి పొట్టి శ్రీరాములు పేను యధావిధిగా ఉంచాలని లేనిచో తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరూ మేల్కొని ఉద్యమం చేయాల్సి అవసరం నెలకొంటుందని ఆయన అన్నారు.

### తుల్జా భవాని గుడినిర్మాణంకోసం ఇసుక, సిమెంట్ అందజేత



**తలకొండపల్లి, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** గడ్డమీద తండా గ్రామపంచాయతీ పరిధిలోని గార్క్య తండా తుల్జా భవాని గుడి నిర్మాణం కొరకు మన తలకొండపల్లి జెడ్పిటిసి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను కలవడం జరిగింది. దీనికి గాను 50 బస్తాల సిమెంట్ 2 ట్రిప్పుల ఇసుక ఒక ట్రిప్పు ఇటుక ఇప్పిస్తానని సోమవారం హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డమీది దండా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ మాజీ వార్డు మెంబర్లు రమేష్ నాయక్ శంకర్ నాయక్ శ్రీరామ్ నాయక్ గ్రామ నాయకులు బీమ్లాల్‌నాయక్ శ్రీనునాయక్‌మ రియు యువకులు ఆనంద్ గోపి నాయక్ గోపాల్ పాండు నాయక్ పాల్గొన్నారు.

### ఏపి మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కేశంపేట, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను కేశంపేట మండల బిజెపి కార్యకర్తలు దహనం చేశారు.లీ సందర్భంగా మండల అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుమల వెంకటేశ్వరుని లడ్డూను అపవిత్రం చేసి అందులో ఆవు కొవ్వును మరియు పది కొవ్వును కలిపి దేశవిదేశాల నుంచి మరియు ఇతర రాష్ట్రాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి వచ్చిన భక్తులకు నిలువునా మోసం చేసిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని కేశంపేట బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో జగన్మోహన్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మోటే శ్రీనివాస్ రొయ్యల శేఖర్ తట్టెపల్లి నరసింహ బండ వెంకటేష్ బుసామోని కిష్టయ్య యువ మోర్చా అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్ శివాచారి పిప్పళ్ల నరేందర్ ఆనెమోనీ పారేశ పోచమోని నవీన్ పులిశ్రీకాంత్ నీలం రమేష్ ఎలుగాని యాదగిరి గౌడ్ వంకడావత్ రాజు దిద్దెల పొచయ్య జెట్టూరి జైపాల్‌రెడ్డి దాసరి యాదయ్య సాటు శ్రీకాంత్ శాపురం శ్రీకాంత్ ప్రశాంత్ యాదవ్ సాయి రాములు కందూరు యాదగిరి గౌడ్ కార్తీక్ మద్దూరు క్రాంతి రొయ్యల శ్రీకాంత్ కాశోజు దశరథ బైరమోనీ మల్లేష్ గోరికార్ నర్సింగ్ పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఉచిత హెల్త్ క్యాంప్



**కేశంపేట, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలో వివిధ విభాగాలలో మల్టీపర్పస్ ఉద్యోగులు నిర్వహిస్తున్న సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఉచిత హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో రవిచంద్రకుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వివిధ విభాగాలలో ఉద్యోగాలు నిర్వహిస్తున్న సిబ్బంది ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని అందుకు అవసరమైన అన్ని రకాల హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి సరైన మందులు అందించాలనే ఉద్దేశంతో సోమవారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట మరియు కొండారెడ్డిపల్లి గ్రామాలలో సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించామని అవసరమైన వారికి స్కానింగ్‌లు కూడా చేయించామని తెలిపారు. అనంతరం వారికి అవసరం మేరకు మందులు కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నిచత ఎంపిఓ కిష్టయ్య మెడికల్ సిబ్బంది ఉపేందర్‌రెడ్డి ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

### పిసిఓఎస్ అవగాహన మాసం

భారతదేశంలో చాలా మంది మహిళలను ప్రభావితం చేసే పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు అర్థం చేసుకోవటానికి సెప్టెంబరులో పిసిఓఎస్ ఆవేర్‌నెస్ నెలను జరుపుకుంటారు. పీరియడ్స్ సరిగా రాకపోవడం మగహార్మోన్ల స్థాయిలు అధికంగా ఉండటం మరియు అండాశయంలో తిత్తుల లక్షణాలతో కూడిన పిసిఓఎస్ కారణంగా బరువు పెరగడం మొటిమలు అవాంచిత రోమాలు మరియు సంతానోత్పత్తి సమస్యలు వంటి లక్షణాలకు దారితీస్తుంది.


కలెక్టర్‌కు వినతీపత్రాన్ని సమర్పిస్తున్న తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ నాయకులు

## పొట్టిశ్రీరాములు పేరు తొలగించడం సమంజసం కాదు

**తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తోలగించడం సమంజసం కాదని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతీపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టిశ్రీరాములు దేశం గర్వించదగ్గ రాయకుడని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మహాత్మ గాంధీ ప్రశంసలందుకున్నారు. అలాంటి మహానీయుని పేరుని తొలంగించడం సరైందికాదని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి పునరా లోచిం చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ పోలిక చైర్మన్ చింతల రవికుమార్, జిల్లా అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం, ప్రధా న కార్యదర్శి గాంధీ సురేష్, కోశాధికారి కిరణ్, లక్ష్మయ్య, మధుసూదన్, రవికుమార్, సురేశ్ తదితరులున్నారు.

## రాత్రికే రాత్రే ట్రాన్స్‌ఫార్మర్ మాయం !

**ట్రాన్స్‌ఫార్మర్ కనిపించకపోవడంతో కంగుతిన్న రైతులు**

**మరో చోట బిగించిన లైన్‌మైన్, హెల్పర్**


చోరికి గురైన ట్రాన్స్‌పార్మర్ స్థలాన్ని చూయిస్తున్న రైతులు

**పెద్దేముల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** రాత్రికే రాత్రే ట్రాన్స్‌ఫార్మర్ మాయం కావడంతో రైతులు కంగుతున్నారు. ఎప్పటి మాదిరిగానే పోలాలకువెళ్ళి చూడగా మోటార్లు నడవకపోవడంతో ఆందోళన చెందారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ బిగించిన స్థలం వద్దకు వెళ్ళి చూడగా అక్కడ లేకపోవడంతో రైతులు అవాక్కయ్యారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ ఈద్గా సమీపంలో 100 కేవి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా సుమారు 18 మంది రైతుల బోరు మోటార్లకు కరెంటు సరఫరా అయ్యేది. అయితే ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడ నుంచి తీసుకొచ్చి గ్రామంలో బిగించినట్లు తెలిసింది. ఎప్పటి మాదిరిగానే సోమవారం ఉదయం పోలాలకు వెళ్ళి చూడగా మోటార్లు నడవకపోవడంతో ట్రాన్స్‌పార్మర్ వద్దకు వెళ్ళి చూడగా కనిపించకపోవడంతో కంగుతిన్నారు. ఈ సందర్భంగా రైతులు వహీద్, వెంకటయ్య, మొల్ల గౌస్, గిడ్డ రాములు, సతీష్, వజీర్, వడ్డె ఎల్లప్ప, నితిన్, శ్రీనివాస్, యేసు, తదితరులు మాట్లాడుతూ తమకు తెలియకుండా లైన్‌మెన్, హెల్పర్‌లు కలిసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడ నుంచి తరలించి గ్రామంలో బిగించినట్లు తెలిసిందని అన్నారు. దీంతో విద్యుత్ సిబ్బందిని నిలదీయగా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండి అని సమాధాన మిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఉదయం 10 గంటల వరకు ట్రాన్స్‌పార్మర్‌ను తెచ్చి బిగిస్తామని చెప్పిన విద్యుత్ సిబ్బంది ఇంతవరకుబిగించలేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తమకు కనీస సమాచారం ఇవ్వకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించిన విద్యుత్ సిబ్బందిపై చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై పై అధికారులకు పిర్యాదు చేస్తామని, మునుముందు ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎదైన జరిగితే అందుకు లైన్‌మెన్, హెల్పర్‌లే భాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు.

### కొలువుల కల్పవల్లిగా విలసిల్లుతున్న జ్ఞానసర్వస్వతి


శిరీష లక్ష్మణ్ దంపతులను సన్మానిస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయ వ్యవస్థాపకులు ,కమిటీ సభ్యులు

**యాచారం సెప్టెంబరు23, ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రానికి చెందిన వాస్తవ్యులు తడకమళ్ల లక్ష్మణ్ భార్య తడకమళ్ల శిరీష గురుకుల ఉద్యోగాలలో టిజిటి,ఇంగ్లీష్‌గా ఉద్యోగం పొందారు.తన మొదటి నెల వేతనాన్ని నందివనపర్తి జ్ఞాన సరస్వతి ఆలయానికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....జ్ఞానసరస్వతి సేవాసమతి మాతృమండలి సభ్యురాలుని అయినా నాకు అన్ని కార్యక్రమాలకు హాజరు కావడంతో అమ్మవారిపై ప్రీతికరమైన భావన ఏర్పడిందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయురాలుని కావాలనేది నా ఆశయం,అందులో భాగంగానే నోటిఫికేషన్ రాగానే నా కోరికను అమ్మవారి ముందుంచి నా ప్రయత్నాలు మొదలుపెట్టాను, ఉద్యోగం రాగానే మా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని నా మొదటి నెల వేతనాన్ని ఆలయ అభివృద్ధి కోసం సేవాసమితి సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు.ఆ అమ్మవారి అనుగ్రహం ముందు ముందు కూడా ఇలాగే ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్,సేవాసమితి సమన్వయ మండలి సభ్యులు ,మాతృమండలి సభ్యులు పాల్గొన్నారు.

### వాహనం ఢీకొని యూపి వాసి మృతి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** గుర్తుతెలియని వాహన ం ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రిజ్వాన్‌ఆలీ (22) ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో ఉంటున్నాడు. సోమవారం ఉదయం 5 గంటలకు అవుషాపూర్‌లో జాతీయరహదారిపై తీన్మార్‌హోటల్ దగ్గర వంతెన వద్ద రహదారి దాటుతుండగా వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన రిజ్వాన్‌ఆలీని అంబులెన్సులో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు.

**అనారోగ్యంతో వ్యక్తి మృతి-ఆలస్యంగా వెలుగులోకి..**

అవుషాపూర్ కేపాల్ ఎదురుగా ఉన్న కాలనీలో ఉంటున్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన బిహారీలాల్ ఇంటికి బిహారీలాల్ కుమారుడు రోహిత్ అతని భావమరిది సీతులాల్‌భారీహ కలిసి రెండు రోజుల క్రితం ఈనెల 21న చత్తీస్‌ఘడ్ నుంచి వచ్చారు. రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్రకు ఉపక్రమించారు. ఉదయం సీతులాల్‌భారీహ లేవకపోగా చూడగా మరణించి ఉండటాన్ని గమనించి ఇంట్లో వారు భయపడి ఎవరికి చెప్పలేదు. సోమవారం ఇంటి యాజమాని నరసింహకి విషయం చెప్పడంతో ఆయన ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని శవాన్ని పరిశీలించగా మృతుని శరీరంపై ఏలాంటి గాయాలు లేవు. సీతులాల్‌భారీహ అనారోగ్యంతో చనిపోయి ఉంటాడని, బీహారీలాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పదస్థితి మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సైదులు తెలిపారు.


ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## పెండ్యాల గుట్టను సందర్శించండి

**కొందుర్గు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** మండల కేంద్ర శివారులోని శ్రీ పెండ్యాల లక్ష్మీనర్సింహ్మా స్వామి గుట్టను సందర్శించాలని ఆలయ పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆహ్వానించారు. సోమవారం ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ చేవేళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో సభ్యులు క్యాంపు కార్యాలయం కు వెళ్లి ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాజేశ్వర స్వామి ఎమ్మెల్యేను ఆశీర్వాదించారు. అనంతరం గుట్టపై ఉన్న దేవాలయం శిథిలావస్థకు చేరిందని గుట్టకు వెళ్లి రావటానికి రోడ్డు సౌకర్యం లేదని తెలిపారు. ఆగుట్టను సందర్శించి దేవాదాయ శాఖ ద్వారా దేవాలయాన్ని పున:నిర్మింప చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు సి.వేణుగోపాల్, అనిల్, ఆశోక్, టి.మాధవరెడ్డి, చిన్న నర్సింహులు జె.బాల్‌రాజ్, అమర్‌లింగం, అర్చకులు రాజేశ్వరస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మొయినాబాద్‌కు మార్కెట్ చైర్మెన్ ఇవాల్సిందే

**టిపిసిసి సభ్యులు శాబాద్ దర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్**

**మొయినాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** మొయినాబాద్‌కు మార్కెట్ కమిటి ఇవ్వాల్సిందే అంటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టిపిసిసి సభ్యులు శాబాద్ దర్శన్, మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు, సోమవారం మండల కేంద్రంలోని శాబాద్ దర్శన్ మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో సర్దానగర్‌లో ఉన్నటువంటి మార్కెట్ కమిటి చైర్మెన్ గా మొయినాబాద్‌కు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు, నియోజకవర్గంలోని మొయినాబాద్, శాబాద్ రెండు మండలాలకు సంబందించిందని, రెండు మండలాలకు సమానంగా హక్కు ఉంటుందని గుర్తుచేశారు, ఎన్నో సంవత్సరాలుగా శాబాద్ మండలనాకి చెందిన వ్యక్తులు మాత్రమే 20 సంవత్సరాలుగా చైర్మెన్‌లుగా చెలామని అవుతున్నారని అన్నారు, పిఎసిఎస్ చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, జిల్లా నాయకులు పట్నం రాంరెడ్డి, రేనట్ల మల్లేష్ గౌడ్, నారాయణపూరం మహేందర్ ముదిరాజ్, మంగళవారం జంగారెడ్డి, పాటి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం నాయకులు ఎలిగెపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజి సర్పంచ్ దూది ప్రవిణ్ కుమార్, బోక్క వెంకటేష్ రెడ్డి, మహామద్ మిన్హాధిన్, బాబుఅన్న, తొండిపల్లి రాములు జంగయ్య, బంధి అనిల్ ముదిరాజ్, బోడ నర్సింహులు, కౌకుంట్ల మల్లేష్ గౌడ్, రామదాస్ మిష్త, చైతన్య తధితరులు పాల్గొన్నారు,

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్‌పి


పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను సోమవారంరోజు జిల్లా ఎస్‌పి కే.నారాయణరెడ్డి ఆకస్మికర తనిఖీ చేసి రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..పనితీరును మెరుగుపర్చుకోవాలని పోలీసులకు సూచించారు.ప్రజలకు సీసి కెమెరాలు నేరస్థులను పట్టుకోవడంలో చాలా ముఖ్యపాత్ర పోషించడం జరిగుతుందని అన్నారు.యుఐ కేసులు పెండింగ్ గురించి,ప్రజలకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించాలని మరియు ప్రజలకు ఆత్మహత్యలు చేసుకోకుండా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.5ఎస్, ఫంక్షనల్ వర్టికల్,కమ్యూనిటి పోలిసింగ్,సీసిటీవిల ఉపయోగాలు మొదలగు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఆన్‌లైన్‌లో ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో పెట్టవద్దని పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ వెంటనే పూర్తి చేయాలని,డయల్ 100 పైన వచ్చే పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్‌పి కరుణసాగర్‌రెడ్డి,కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి,దౌల్తాబాద్ ఎస్‌హెచ్‌ఓ రవిగౌడ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయులు కుటుంబానికి అండగా ఉంటాం

**- షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం సభ్యులు**

**- మృతిని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేత**

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం చౌలపల్లి గ్రామానికి చెందిన కురువగూడెం ఆంజనేయులు ముదిరాజ్ సమీపంలోని అయ్యవారిపల్లి వాగులో ఆదివారం చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడ్డారు. సోమవారం విషయం తెలుసుకున్న షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద ఉన్న ఆంజనేయులు మృతదేశానికి నివాళులర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అతని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసి సంఘం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కన్వీనర్ మంగ వెంకటేష్ ముదిరాజ్, యువతా అధ్యక్షుడు శ్రీధర్‌వర్మ, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు బాలరాజు, కులపెద్దలు పైలయ్య, చింతగూడెం అంజయ్య, రాములు, కార్యవర్గ సభ్యులు గుడాల గిరిబాబు, ఆశోక్, చౌలపల్లి జంగయ్య ఉన్నారు.

### పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు కేటాయించాలని కోరుతూ వెంకటాపూర్ వాసులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కోరారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాపూర్ వాసులు ఎంపీని కలిసి ఇండ్లకు విజ్ఞప్తి చేయగా జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఇండ్లు కేటాయించాలని ఎంపీ కోరారు. వెంకటాపూర్‌లోని ప్రభుత్వ భూమిలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించారని ఎమ్మెల్యే మల్లారెడ్డి స్థానికులకు లోకల్‌కోటా కింద ఇండ్లు కేటాయిస్తామని హమీ ఇచ్చి జాబితా తయారు చేసి ఇవ్వడం లేదని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో నిర్మించిన మొత్తం 30 వేల ఇళ్లలో 10 శాతం స్థానికులకు కేటాయించాల్సి ఉండగా ఎమ్మెల్యే మంజూరు చేయించడం లేదని అర్హు లైన పేదలకు ఇండ్లు కేటాయించకుంటే ఆందోళనకు సిద్ధం అవుతామని మాజీ ఎంపిపి స్పష్టం చేశారు. మాజీ ఎంపిటిసి నిరుడి రామారావు, బిజెపి నాయకులు యాదగిరి, వినోద్, జంగయ్య, మహిళలు పాల్గొన్నారు.

### రేపు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

ఈనెల 25న ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం 44వ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మేనేజింగ్ డైరక్టర్ ఇ.రాహుల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని నారాయణగార్డెన్స్‌లో ముధవారం ఉదయ ం 11 గంటలకు సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, యూబిఐ, సహకార శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. సభ్యులు, రైతులు సకాలంలో సభకు హజరై విజయవంతం చేసేందుకు సహకరించాలని ఎండీ కోరారు.



## అందరిచూపు బిజెపి వైపు

**బిజెపి కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**

**కేశంపేట, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** భారతీయజనతాపార్టీ అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఇప్పలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీ నాయకులు బిజెపి వైపు చూస్తున్నారని బిజెపితోనే రాష్ట్ర దేశ భవిష్యత్తు ఉంటుందని ఒక్కొక్క కార్యకర్త 100 సభ్యత్వాలు చేర్పించేలా కృషి చేయాలని రాష్ట్ర దేశ ప్రజలు నరేంద్ర మోడీగారి నాయకత్వాన్ని నమ్మి భారతీయ జనతాపార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐర్లండ్ మహేష్ మధు భక్తవత్సల శ్రీహరి మహేష్ సిద్దు శివ మరియు గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎదురెదుగా బైకులు ఢీ ..వ్యక్తి తీవ్రగాయాలు

**కేశంపేట, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** కేశంపేట మండల కేంద్రం నుంచి కాకునూరు గ్రామానికి వెళ్లే రహదారిలో కేశంపేట దగ్గరలో మూలమలుపు వద్ద ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని కాకునూర్ గ్రామానికి చెందిన చాకలి వెంకటయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో కేశంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

### పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**ధారూర్, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలపరిధిలోని మోమిన్‌కూర్దు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజు (14) అదే మండలం హరిదాసుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మితో వివాహం అయ్యింది. అయితే భార్య తరచూ గొడవ పడి తమ అమ్మగారింటికి వెళ్లేది. అయితే ఏడు నెలల క్రితం రాజుతో గొడవపడి అమ్మగారింటికి వెళ్లిపోయింది. శనివారం రాజు గ్రామ పెద్దలతో మాట్లాడి తన భార్యను తీసుకురావడానికి వెళ్లగా బామ్మర్ది మల్లేశం రాజుని బూతులు తిడుతూ ఇంట్లో నుంచి వెళ్లగొట్టారు. మనస్థాపానికి గురైన రాజు మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వెనక భాగంగంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు అంబులెన్స్ సహాయంతో వికారాబాద్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మార్గ మధ్యలోనే మరణిం చినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## కొడంగల్ పురపాలిక ఆధ్వర్యంలో స్వచ్ఛత హిసేవ



**కొడంగల్‌రూరల్, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** కొడంగల్ మున్సిపల్ పరిదిలో నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో తడిపొడి చెత్త వేర్వేరుగా బుట్టలో వేసి కంపోస్ట్ తయారు చేయడంపై మరియు పరిసరాలు వ్యక్తిగత శుభ్రత పాటించకపోతే వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ భరత్ నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్‌రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై అపోహలు వద్దు

**డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులలు**



**కుల్కచర్ల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రైతులకు రెండు లక్షల రుణమాఫీపై అపోహలు వద్దని చాలామంది రైతులు రుణమాఫీ లబ్ది పొందారని రుణమాఫీ కాని వారు దిగులు చెందకుండా మీ యొక్క పత్రాలు అధికారులకు సమర్పిస్తే రుఫమాఫీ జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసుని భీమ్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా మండల పరిదిలోని కుస్మసముద్రం గ్రామ గోరిగడ్డ తండాలో వారు రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉం టుందని ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్ సెల్ అధ్యక్షుడు రామచంద్రనాయక్ మాజీ ఎంపిపి పరమటి అంజయ్య జలీల్ రామ చంద్రయ్య జంగయ్య కృష్ణయ్య పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీటీం లక్ష్యం

**షాద్‌నగర్ షీటీం ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి**

**నందిగామ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** మహిళల భద్రతే షీటీం లక్ష్యమని మహిళలపట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సమస్యల్లో చిక్కుకున్న వారికి షీటీం అందుబాటులో ఉంటుందని షాద్‌నగర్ డివిజన్ షీటీం ఏఎస్ఐ గోపాలరెడ్డి అన్నారు. సోమవారం నందిగామ మండల కే ంద్రంలో జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో 250 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకుని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలంటే విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ డివిజన్ షీటీం హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య సురేష్ భార్గవి వెంకటేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సలహాదారుడు కేశవరావును కలసిన మండల నాయకులు


కేశవరావును కలిసున నాయకులు

**నవాబుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ప్రభుత్వ సలహాదారుడు కేశవరావును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీబ్లాక్ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య,అదికార ప్రతినిధి సామ వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు నగరంలో సోమవారం కలిశారు. పలు విషయాలపై చర్చ జరిపారు. ఆయన కూడా పలువిషయాలపై అడిగి తెలుసుకున్నారు.

# ఫోర్త్ సిటీ ఏర్పాటుతోతెలంగాణకు మహర్దశ

## గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాల అందజేత



లబ్దిదారులకు గ్యాస్ సిలండర్ల సబ్సిడీ పత్రాలను అందిస్తున్న మాజీ సర్పంచ్‌లు

**కొడంగల్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ.500లకే అందిస్తున్న గ్యాస్ సిలండర్‌ల సబ్సిడీ పత్రాలను మాజీ సర్పంచ్‌లు సయ్యద్ అంజద్,శ్రీనివాస్‌రెడ్డిలు లబ్దిదారులకు అందజేశారు.సోమవారం మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏరా ్పటు చేసిన కార్యక్రమంలో వారు అబ్దిదారులకు గా ్యస్ సిలండర్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ఎన్నికల ముందు చేసిన వాగా ్దనంలో భాగంగానే మహిళలకు రూ.500లకే గా ్యస్ సిలండర్‌లను అందించడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రేస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని అందులో భాగంగా మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నదని తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్థులు శ్రీశైలం,సూరి,జీడి మల్లేషంలతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం కాలనీలో బీజేపీ సభ్యత్వ నమోదు



శివాలయం కాలనీలో సభ్యత్వ నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు లక్ష్మణ్, దండు

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** సుస్థిర పాలనతో దేశాభివృద్ధికి పాటుపడుతున్న బీజేపీ ప్రభుత్వానికి గ్రామగ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్థానిక కౌన్వినర్, మున్సిపాలిటీ సభ్యత్వ నమోదు కన్వినర్ చెక్కాల లక్ష్మణ్, పట్టణ ఇంచార్జి రవిరాథోడ్‌లు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సర్కారు హయాంలో దేశపురోగతి ఎంతో సాధించిందని వారు కొనియాడారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని 15వార్డు 179వ బూత్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని, బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వసనీయత ఘననీయంగా పెరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ ఇంఛార్జీ గోరటి నర్సింహ్మా, బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కన్వీనర్ రవిరాథోడ్, పద్మప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లో మండపం ఏర్పాటు



పూజ చేస్తున్న శ్రీదుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు

**ఆమనగల్లు, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** దసర పండగ పుంష్కరించుకుని దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శ్రీదుర్గా భవాని సభ్యులు శ్రీకారం చుట్టారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీనివాసకాలనీలో మండపం ఏర్పాటుకు సోమవారం శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కర్ర పూజ నిర్వహించారు. శ్రీదుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలు ఈఏడాదితో ఉత్సవాలు 7ఏళ్ళు పూర్తి చేసుకోనున్నది. కార్యక్రమంలో శ్రీదుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బస్తీ దవాఖానను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్‌కు వినతి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల గ్రామంలో మూతపడిన బస్తీ దవాఖానను తెరిపించాలని కోరుతూ బీఎస్పీ అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి గ్యార గోవర్దన్ కమిషనర్ వీరారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. నిరుపేద మహిళలు, గర్భిణీలు ఆస్పత్రి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బస్తీ దవాఖానను తెరిపించాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.



## అన్యమతస్తులను నియమించొద్దని చెప్పాం



లడ్డూ వ్యవహారాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్,ప్రభాతవార్త, (సెప్టెంబరు 23) :** తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారం ఎంతో నీచమైన చర్య అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కలియుగ దైవం అయిన వెంకటేశ్వర స్వామి లడ్డు తయారీ అంశంపై సోమవారం ఆయన మాట్లాడారు. గతంలోనే భారతీయ జనతా పార్టీ ఎన్నో వేదికలపై తిరుమలలో అన్య మతస్థుల నియామకాలు వద్దని చెబితే వినలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్య మస్థుల వారిని తిరుమలలో చైర్మన్‌గా, ఉద్యోగులుగా నియమించవద్దని చెప్పామన్నారు. బీజేపీ జాతీయ నాయకత్వానికి కూడా తిరుమల విషయం తెలిపామని, తప్పు చేసిన వారిని ఎవ్వరినీ వదిలే ప్రసక్తే కాలేదని అన్నారు. స్వామి వారికి అపచారం జరిగిందని, దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో శుద్ధి చేయడం జరుగుతుందన్నారు.

### పార్టీలకతీతంగా అభివృద్ధికి మద్దతు ఇవ్వండి
### - శరవేగంగా కల్వకుర్తి అభివృద్ధి
### -విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఫోర్త్‌సిటీ నిర్మాణంతో దక్షిణ తెలంగాణకు మహర్దశ పట్టనున్నదని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దక్షిణ తెలంగాణలో అన్ని వనరులు ఉన్నా పాలకుల వివక్షతో కావలసినంత అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, ఆలోటును తీర్చడానికే రాష్ట్ర నలుమూలల అభివృద్ధిలో భాగంగా దక్షిణ తెలంగాణను అభివృద్ధి పరుస్తున్నాడన్నారు. దక్షిణ తెలంగాణ అభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసి రావాలని, రాజకీయ లబ్ది కోసం అభివృద్ధికి అవరోధలకులుగా మారి అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఆమనగల్లు పట్టణంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. పార్టీ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్, ఫోర్త్‌సిటీ, స్కిల్ యూనివర్శిటీ వంటి ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలు దక్షిణ తెలంగాణ ప్రాంతానికి తలమానికంగా మారనున్నాయన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఎన్నడూ లేనంత పురోగతి సాధిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలకులు దక్షిణ తెలంగాణను వివక్షకు గురి చేశారన్నారు. హైదరాబాద్, సికిందరాబాద్, సైబరాబాద్ నగరాలకు సమాంతరంగా ముచ్చర్ల వద్ద నిర్మిస్తున్న ఫోర్త్‌సిటీ తెలంగాణ ప్రాంతానికే మార్గదర్శకంగా నిలుస్తు ందన్నారు. వీటి నిర్మాణంతో దక్షిణ తెలంగాణ అభివృద్ధిలో ముందుకు సాగుతుందని చెప్పారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణం, ఫోర్త్‌సిటీ ఏర్పాటుతో కూతవేటు దూరంలోని కల్వకుర్తి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధికి నోచుకుంటుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని డి.82 కాలువ నిర్మాణంలో భూనిర్వాసితులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా, రూ. 17.60కోట్లు నిధులు నిర్వాసితుల బ్యాంకుల ఖాతాలో జమ అయ్యాయని ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. గత పదేళ్ళకాలంగా పరిహారం కోసం నిరీక్షించిన రైతుల మొఖాల్లో నేడు ఆనందం కనిపిస్తుందని, అందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నిధులు మంజూరుకు ప్రత్యేక చొరవ చూపి కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు భాస్కర్‌రెడ్డి, బిక్యానాయక్,మోహన్‌రెడ్డి, జక్కు అనంతరెడ్డి, దావ ధనంజయ్య, మండ్లి రాములు, బిచ్యానాయక్, వస్పుల మానయ్య, చేగూరి వెంకటేశ్, వస్పుల శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, ఎంగలి ప్రసాద్, ఖాదర్‌ఖాద్రి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



ఆమనగల్లులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

## విప్లవాత్మక మార్పులు పేదల జీవితాల్లో వెలుగు..



**కొత్తూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అభయహస్తంగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మండలం పాత మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద మహిళలకు వంటగ్యాస్ సబ్సిడీ పథకానికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శగౌడ్, దేవేందర్‌ముదిరాజ్‌తో కలిసి 1,454 మందికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా ప్రతి సంక్షేమ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. మహిళల సంక్షేమం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉందని, గ్యాస్ సిలిండర్లను రూ.500లకు అందించడం దానికి సంబంధించిన కీలక నిర్ణయమన్నారు. పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గించడం వారి కుటుంబాల అభ్యున్నతికి ఆహార భద్రత కల్పించడం పట్ల తమ ప్రభుత్వం దృడంగా కృషి చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసిన, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని, పేదల సంక్షేమం అన్నది నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్‌ముదిరాజ్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్‌గౌడ్, మాజీ సర్పంచ్ జె.జగన్, మహేశ్‌గౌడ్, చింతసాయి తేజేశ్వర్, చిలకమరి నరసింహ, పాశం కృష్ణ, జనార్దన్‌చారి, బండారి భాస్కర్,జె.జగన్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, రేషన్ డీలర్లు రమేష్, కె.భాస్కర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలో దేశం అగ్రగామి..



సభ్యత్వం నమోదు చేస్తున్న పాలమూర్ విష్ణువర్దన్‌రెడ్డి

**కొత్తూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూర్ విష్ణువర్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....బీజేపీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీగా ఉందన్నారు. గత పది సంవత్స రాలుగా ప్రధానమంత్రి నరేంద్రవమోడీ నాయకత్వంలో దేశం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అగ్రగామిగా ఎదిగిందని అన్నారు. మోదీ నాయకత్వంలోఅన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పాలన జరుగు తుందని,అందువల్ల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వం తీసు కుంటు న్నారన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో కనీసం 200మంది సభ్యులను నమోదు చేయాలని, తద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేసినప్పుడే స్థానిక సంస్థల్లో విజయం సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయ కులు ప్రతాప్‌రెడ్డి, సభ్యత్వ సహ ప్రముఖ్ గణేష్, హరికృష్ణ, నవీన్, గుండమోని మల్లేష్, నర్సింహ్మా, మోహనచారి, వంశీచారి, కొండల్‌చారి, సూరి, నర్సింహ్మా, శివ, ఫెరో జ్, పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## రేషనలైజేషన్ నిబంధనలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అద ్యక్షులు వేణుగోపాల్

**కొడంగల్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త :** ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని తల్లిదండ్రులు,ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంవత ్సరాల తరబడి కోరుతూ ఉంటే ప్రభుత్వం అశాస్త్రీయంగా రేష నలైజేషన్ ఉత్తర్వులను అమలు చేయాలని పిల్లల సంఖ్యపరంగా ఉపాధ్యా యులను నియమించాలని ఉత్తర్వులు ఇవ్వడం అసం బద్ధమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు.కొడంగల్ మండలంలోని జడ్పీ వాచ్ ఎస్ హస్నాబాద్‌లో రెండవ రోజు సోమవారం ఎస్టీ యూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 60మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉపాధ్యాయులు బోధించాలని పేర్కొనడం అశాస్త్రీయమని,ఎల్ఎఫ్ఎల్‌హెచ్‌ఎంతో సంబంధం లేకుండా ప్రతి 20 మంది విద్యార్థులకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు,తర్వాత ప్రతి 20కి ఒకరి చొప్పున ఉపాధ్యాయులను కేటాయించాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధా ్యయుడు పోస్టు మంజూరీ చేసి ప్రాథమిక పాఠ శాలలను బలో పేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు.జులై 2022 నుంచి నేటి వరకు బకాయిలుగా ఉన్న ఐదు డీఏలలో సత్వరమే రెండు డీఏలను ప్రక టించాలని అలాగే పీఆర్సీ నివేదక తెప్పించుకొని వెంట నే అమలు చేయా లని కోరారు.బదిలీ అయి రిలీవ్ కానీ టీచర్లను వెంట నే రిలీవ్ చేసిన అనంతరమే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అవ సరమైన అన్ని పాఠశాలల్లో ఖాళీలను సత్వరమే విద్యా వాలంటీర్లతో భర్తీ చేయాలని డిఎస్సీ ్ద నియామకంతో పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియ మించాలని కోరారు. సంఘం బాధ్యులు అంజిలప్ప,గోపాల్,కరుణాకర్ పాల్గొన్నారు.

## డ్రోన్ సహాయంతో పత్తి చేనుకు రసాయనాలు పిచికారి

ఆకట్టుకుంటున్న మధుసూదన్ ఆలోచన



డ్రోన్ రసాయనాలనుస్ప్రే చేస్తున్న మధుసూదన్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 23) :** పత్తి చేనులో పెరిగిన కలుపు మొక్కలను, పురుగులను నివారించడానికి రైతులు తమ వెనుక డబ్బా వేసుకొని క్రిమిసంహారక రసాయనాలు అందులో కలిపి పిచికారి చేస్తుంటారు. ఈ క్రమంలో రైతులకు రసాయనాల వల్ల కళ్ళు మండటం తదితర సమస్యలు వస్తుంటాయి. దీంతో కేశంపేట మండలం అల్వాల గ్రామానికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి వినూత్న ఆలోచనకు తెర తీశాడు. డ్రోన్స్ సహాయంతో పత్తి చేనుకు రసాయనాలు స్ప్రే చేసే విధానాన్ని కనిపెట్టాడు. డ్రోన్‌కు ఒక డబ్బా ఏర్పాటు చేసి అందులో 12 లీటర్ల రసాయనాలు కలిపి స్ప్రే చేస్తున్నారు. ఒక ఎకరాకు కేవలం ఐదు నిమిషాల సమయం పడుతుందని, దీనికి ఐదు వందల రూపాయల ఖర్చు అవుతుందని మధుసూదన్ చెబుతున్నాడు. డిగ్రీ చదివిన మధుసూదన్ ఆలోచన ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేస్తుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు పొలాల్లో మందులు కొట్టడానికి రైతులు పడుతున్న కష్టానికి ఈ పద్దతితో చెక్ పెట్టవచ్చని మధుసూదన్ తెలిపారు.

## ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించిన ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రాజు



ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానిస్తున్న ముత్యాల రాజు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 23) :** ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో గల అంబాభవానీ మాత ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన ముత్యా ల రాజు సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని తనకు ఆలయ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మె ల్యే శంకర్‌ను సన్మానించారు. అదేవిధంగా షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలుసుకొని పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ రాజు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

**నర్సాపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బాధితుడు గూడెంగడ్డ గ్రామానికి చెందిన సప్పటి శంకర్‌కు 2 లక్షల 50 వేల రూపాయిల ఎల్‌వోసి ని అందజేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్‌నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి లతో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవిందర్‌రెడ్డి, మాజీ జడ్పిటీసి శ్రీనివాస్‌గుప్త, పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట



దమ్మాయిగూడ 5వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్దాసన చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర,సెప్టెంబరు23, ప్రభాతవార్త :** దమ్మాయిగూడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని ఎంఎల్‌సి వాణిదేవి నిధులు 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్దాపన చేశారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మున్సి పాలిటీని నంబర్‌వన్ స్దానంలో ఉంచుతానన్నారు.మున్సిపాలిటీలోని అన్నివార్డులను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.ఈ ఫండ్ రావడానికి ఎమ్మెల్యే చామకూర మాల్లారెడ్డి ఎంతో కృషి చేసారన్నారు.వార్డు ప్రజల తరపున ఎమ్మేల్యేకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, నాయకులు మడ్డి పాండుగౌడ్, రాజు ముదిరాజు, సాయి లత, గణేష్, వంశీ,నర్సింగ్, పవన్,కనకయ్య,కిషోర్‌సింగ్, కరుణాకర్,గండి బాలక్రిష్ణ పాల్గొన్నారు.

## నాగారం సంతోష్‌నగర్ కాలనీ కమిటీ ఎన్నిక



నాగారం సంతోష్‌నగర్ నూతన కమిటీ మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డిని కలిసిన దృశ్యం

**కీసర,సెప్టెంబరు23, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సంతోష్‌నగర్ కాలనీ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.కాలనీ అధ్యక్షులుగా హనుమంతరావు, ఉపాధ్య క్షులు గా రాంచందర్,కోశాధికారిగా లింగం చారీ, కార్యవర్గ సభ్యులను ఎన్ను కున్నారు. అనంతరం వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కమిటీ పనిచేయాలని సూచించారు.

## అగ్ని ప్రమాదాల నుండి రక్షించుకోవడంపై మాక్ డ్రిల్



అగ్ని ప్రమాదాల నుండి రక్షించుకోవడంపై మాక్‌డ్రిల్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్‌స్టేషన్ సిబ్బంది

**కీసర,సెప్టెంబరు23,ప్రభాతవార్త :** నాలుగు రకాల అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చెర్లపల్లి ఫైర్‌స్టేషన్ శాకాధికారి చంద్రశేఖర్ సోమవారం నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో సుమారు 500 మంది విద్యార్థులకు ఫైర్ ప్రమాదాల నివారణ గురించి మాక్‌డ్రిల్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫైర్‌స్టేషన్ వారు ఇచ్చిన వివరణలను పూర్తిగా అర్థం చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి తహశీల్దార్ శ్రీనివాస్

**కోట్‌పల్లి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త;** ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉదయం పది గంటలకు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజావాణిలో ఏలాంటి దరఖాస్తులు రాలేదని మండలంలో ప్రతి సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కరం కోసం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, ఏపీయం శివయ్య, మీషన్ భగీరథ ఏఈ వేణుమాధవ్, ఏఈఓ నర్మాద, పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై బీఎల్‌ఓలతో సమావేశం



బీఎల్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**కొడంగల్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటరు జాబితాపై బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు.సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏరా ్పటు చేసిన సమావేశంలో తహశీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతు ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని తెలిపారు.అంతకుముందు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణీ కార్య క్రమంలో తహశీల్దార్ పాల్గొని పలు ఫిర్యాదులను స్వీకరించారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కెఎల్‌ఆర్ నగర్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్ సోమవారం విద్యుత్ ఉపకేంద్రంలో ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్ర ం అందజేశారు. కెఎల్‌ఆర్‌నగర్‌కు విద్యుత్ సరఫరా ఇండస్ట్రీయల్ ఫీడర్ నుంచి వస్తుండటంతో తరచుగా సమస్యలు ఉత్పన్నమై కరెంట్‌కు అంతరాయం కల్గుతుందని తెలిపారు. ఇండస్ట్రీయల్ ఫీడర్ నుంచి సరఫరాను ట్రాన్స్‌ఫార్మర్‌కు కలిపాలని, లోఓల్టేజీ సమస్య ఉన్నందున 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌కు మార్చాలని కోరారు. ఈసమస్యపై పలుసార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కావడం లేదని ఇకనైనా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్ ఏడిఈకి విజ్ఞప్తి చేశారు.